తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, జనవరి 30, 2025 | సంపుటి-1 సంచిక-49 పేజీలు - 10
The Largest Readers Local Digital



సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఇటీవల పదవీ విరమణ చేసిన సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు హైదరాబాద్ లో హరీష్ రావు, కేటీఆర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అపర్ణ



శివరాజ్ పాటిల్ , మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ , సాతాని శ్రీశైలం, కంది ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, ముబ్బిన్ మొహియోద్దిన్, పిల్లిగుండ్ల వీరేశం, ఆత్మకూర్ నాగేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- సంగారెడ్డి, (సిరి న్యూస్)



# మోగిన నగారా

## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్

- ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ
- 10న నామినేషన్ల దాఖలు, 11న పరిశీలన
- 13 వరకు ఉపసంహరణ గడువు
- 27 ఎమ్మెల్సీ ఎన్నికలు
- మార్చి 3న ఓట్ల లెక్కింపు
- అమలులోకి ఎన్నికల కోడ్

తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ ఎన్నికల నగారా మోగింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైంది. నల్లగొండ-ఖమ్మంచరంగల్ టీచర్ ఎమ్మెల్సీ, కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీతో పాటు మెదక్-కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయనుండగా ఫిబ్రవరి 10న నామినేషన్ల దాఖలుకు చివరి తేదీగా నిర్ణయించారు. నామినేషన్ల పరిశీలనకు ఫిబ్రవరి 11, ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి తేదీగా నిర్ణయించారు. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహించనున్నారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడుతారు. ఈ సందర్భంగా ఎన్నికలు జరిగే ఆయా జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. మొత్తంగా రాష్ట్రంలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ స్థానాలకు షెడ్యూల్ రిలీజ్ అయింది.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# లక్ష్య సాధనకు శ్రమించాలి

- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి
- విద్యార్థులకు తమ అనుభవాలను తెలిపిన అధికారులు
- ఇస్నాపూర్ గురుకుల పాఠశాల, కళాశాలలో రాత్రి బస

4

## ప్రజాస్వామ్యంలో మీడియా కీలకం

- ప్రజలకు, పాలకులకు వారధి
- టెక్నాలజీకి అనుగుణంగా మార్పులు
- సమాజం కోసం పనిచేస్తున్న విలేకరులు ఆదర్శప్రాయులు
- జర్నలిస్ట్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ క్రాంతి

8



# ఏడుపాయల్లో ప్రత్యేక దగా!

## ప్రత్యేక దర్శనం పేర టికెట్ల ధర పెంపు

- భక్తుల నడ్డి విరుస్తున్నఅధికారులు
- ప్రత్యేకం పేరిట రూ.100కు పెంపు
- మామూలు రోజులలో ప్రత్యేక దర్శనం టికెట్ ధర రూ.80 మాత్రమే
- ప్రత్యేక దర్శనంతో భక్తులకు ఇవ్వని లడ్డు
- అదనంగా రూ.40 నష్టపోతున్న భక్తులు
- చోద్యం చూస్తున్న జిల్లా యంత్రాంగం
- మాఘ స్నానాలకు పోటెత్తిన భక్తజనం



పవిత్ర పుణ్యస్థలంగా పేరుగాంచిన ఏడుపాయలవనదుర్గామాత క్షేత్రంలో అధికారులు భక్తుల నడ్డి విరుస్తున్నారు...మామూలు రోజుల్లో దర్శనం టికెట్టుకు ధర రూ.80 ఉంటే మాఘ అమావాస్య సందర్భంగా రూ.100 పెంచారు..మామూలుగా రూ.80 టికెట్టుకు రూ.20 విలువ చేసే లడ్డూ ఉచితంగా ఇస్తారు..కానీ టికెట్టు ధర పెంచినా లడ్డూ మాత్రం ఉచితంగా ఇవ్వడం లేదు. దీంతో భక్తులకు అదనంగా రూ.40 భారంగా మారుతుంది..ఏడుపాయల్లో !భక్తులకు సౌకర్యాల మాట ఎలా వున్నాభక్తులను మాత్రం నిలువు దోపిడీ చేస్తున్నారు. భక్తులకు పవిత్ర క్షేత్రంగా ఉన్న ఏడుపాయల్లో అధికారుల దోపిడీని మాత్రం అడిగేవారు లేక ఇష్టారాజ్యంగా మారుతోంది. ఏడుపాయల్లో మాఘ అమావాస్య మొదలుకొని శివరాత్రి జాతర వరకు లక్షలాది మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు..కానీ దేవస్థానంలో శాశ్వత అభివృద్ధి పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా ఏడుపాయల అభివృద్ధిపై మాత్రం చిన్నచూపే కనిపిస్తుంది.

వివరాలు 2లో

పాపన్నపేట, (సిరిన్యూస్)







# ఏడుపాయల్లో ప్రత్యేక దగా!

## ప్రత్యేక దర్శనం పేర టికెట్ల ధర పెంపు

- భక్తుల నడ్డి విరుస్తున్నఅధికారులు
- ప్రత్యేకం పేరిట రూ.100కు పెంపు
- మామూలు రోజులలో ప్రత్యేక దర్శనం టికెట్ ధర రూ.80 మాత్రమే
- ప్రత్యేక దర్శనంతో భక్తులకు ఇవ్వని లడ్డు
- అదనంగా రూ.40 నష్టపోతున్న భక్తులు
- చోద్యం చూస్తున్న జిల్లా యంత్రాంగం
- మాఘ స్నానాలకు పోటెత్తిన భక్తజనం

### పుణ్య స్నానమాచరించిన భక్తులు

మాఘ అమావాస్యను పురస్కరించుకొని ఏడుపాయల మంజీరా తీరం భక్తులతో కిటకిటలాడింది. జిల్లాతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు పుణ్య స్నానమాచరించారు. అనంతరం భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. భక్తులు అధిక సంఖ్యలో ఉండడంతో క్యూలైన్లో రెండు గంటల పాటు దర్శనానికి వేచిచూడాల్సి వచ్చింది. భక్తులు తలనీలాలు, ఒడిబియ్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు, బోనాల ఊరేగింపుతో భక్తజనం ఊగిపోయారు. రాజగోపురం నుండి ఆలయం వరకు భక్తుల కోసం షామియానా ఏర్పాటు చేశారు.





**పాపన్నపేట, జనవరి 29(సిరిన్యూస్):** మాఘ అమావాస్య సందర్భంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ఏడుపాయలకు తరలి వచ్చిన భక్తులు మంజీరా నదిలో మాఘ స్నానాలు ఆచరించిన అనంతరం ఏడుపాయల శ్రీ వనదుర్గా భవాని మాత అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో ఇదే అదునుగా భావించిన ఆలయ కార్యనిర్వహణ అధికారి ప్రత్యేక దర్శనం టికెట్ల ధరలు అధిక రేట్లు పెంచి వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టికెట్ల రూపంలో భక్తులను చుట్టుముట్టి రక్తాన్ని పీల్చేస్తున్నారు. చివరకు మన గ్రామాల్లో గ్రామ దేవతకు కొబ్బరికాయ కొట్టాలన్నా టికెట్ తీసుకోవాలంటే పన్ను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వనదుర్గా భవాని మాత అమ్మవారిని దర్శించుకోవాలంటే ప్రత్యేక దర్శనం, ధర్మ దర్శనం అంటూ వివిధ రకాల పేర్లు నిర్ణయించి, ఇష్టానుసారంగా ఒక్కో దర్శనంకు ఒక్కో రేటు పెట్టి వసూలు చేస్తూ భక్తుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇక వేలాది రూపాయలు విలువ చేసే ప్రసాదాలు, శాలువాలు అందించి రాజకీయ నేతల మన్ననలు పొందుతున్నారు. అదే దేవాలయాలకు సాధారణ భక్తులు వస్తే రకరకాలుగా టికెట్లు నిర్ణయిస్తూ..ప్రసాదాల పేరుతో దండుకొని భక్తుల నడ్డి విరుస్తున్నారు. ప్రత్యేక దర్శనం టికెట్ల ధరల పేపుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఆదాయం ఉన్నా.. సౌకర్యాలు సున్నా

ఏడుపాయల్లో రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతూ వస్తోంది. జాతరకే కాకుండా ప్రతీ శని, ఆదివారాల్లో వేలాది మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఎందరో మొక్కులు తీర్చుకోవడానికి వివిధ జిల్లాల నుండే కాకుండా రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తుంటారు. దేవాదాయ శాఖకు భారీగానే ఆదాయం వస్తున్నా భక్తుల కోసం సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, పాలకులు విఫలం చెందారు. సాదారణంగా ప్రతి రోజు ప్రత్యేక దర్శనం టికెట్ ధర ఒక్కరికి 80 రూపాయలు. అదే టికెట్ పై రూ.20 విలువ చేసే ఒక లడ్డు ప్రసాదం ఇస్తారు. కానీ మాఘ అమావాస్య సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా వివిధ రకాల దర్శనాల పేరుతో రూ.100 ప్రత్యేక దర్శనం టికెట్ ధర నిర్ణయించారు. కానీ ప్రత్యేక దర్శనంపై ఇచ్చే లడ్డు ప్రసాదం ఇవ్వడం లేదని అంటున్నారు. లడ్డు ఇవ్వకపోవడం, 20 రూపాయలు ఆదనంగా టికెట్ ధర పెంచడం తో టికెట్ పై 40 రూపాయలు అదనంగా తీసుకుంటున్నట్లే. దేవాదాయ శాఖకు రెండు రకాల ఆదాయం వస్తుంది. ఆదాయం ఎంత వచ్చినా సౌకర్యాలు మాత్రం మెరుగుపరచడం లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదాయంతో పాటు భక్తుల సౌకర్యాల మీద కూడా దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

### ప్రత్యేక పూజలు చేసిన అదనపు కలెక్టర్

మాఘ అమావాస్యను పురస్కరించుకొని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో అదనపు కలెక్టర్‌కు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్, పాపన్నపేట ఎస్.ఐ శ్రీనివాస్‌గౌడ్ పర్యవేక్షించారు.





# పుల్లూరు బండ జాతర

## భారీగా తరలి వచ్చిన భక్తజనం







**సిద్దిపేట రూరల్, జనవరి 29 సిరి న్యూస్:** సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని పుల్లూరు గ్రామంలో సుమారు వంద ఎకరాల బండపై వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి జాతర ఉత్సవాలు బుధవారం మాఘ అమావాస్య రోజున ప్రారంభమయ్యాయి. జాతరకు తొలిరోజున భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తి, పవిత్ర స్నానాలను ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా స్వామి వారికి ఉదయం సుప్రభాతం, అభిషేకం సేవలను వంశపారంపర్య అర్చకులు రంగాచార్యులు నిర్వహించగా, ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పించారు. సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచే కాకుండా ఇతర జిల్లాల నుండి అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు.




## జన సంద్రోహమైన

# మంజీరా తీరం

- మౌని అమావాస్య పుణ్య స్నానాలతో చాముండేశ్వరి దేవిని దర్శించుకున్న భక్తులు

**చిలిపిచేడ్ జనవరి 29 (సిరి న్యూస్)** మౌని అమావాస్యను పురస్కరించుకొని మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం చిట్కుల్ గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున వెలసిన ప్రసిద్ది పుణ్యక్షేత్రమైన శ్రీ చాముండేశ్వరి ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు రాష్ట్ర నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు మంజీరా నదిలో మాఘ అమావాస్య పుణ్యస్నానాలు ఆచరించారు.అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసువారు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. మండల పరిధిలోని శ్రీ చాముండేశ్వరి మాత ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలు సందర్భంగా ప్రాంతమంతా జన సంద్రంగా మారిందిసుమారు 30 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారని ఆలయ నిర్వాహకులు చాముండేశ్వరి శక్తి సంఘం సభ్యులు శోభన్ బాబు, ప్రధాన అర్చకులు ప్రభాకర శర్మ తెలిపారు.



# కేతకీలో మౌని అమావాస్య పూజలు

## తరలివచ్చిన భక్త జనం





**ఝరాసంగం జనవరి 29 సిరి న్యూస్:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మౌని అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.కర్ణాటక, మహారాష్ట్ర లతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం అమృత గుండంలో స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూ లో బారులు తీరారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడం వల్ల స్వామి దర్శనం రాత్రి వరకు కొనసాగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప ప్రత్యేక ఏర్పాటు చేశారు.

# ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపిన నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, జనవరి 28 ( సిరి న్యూస్ )

దావోస్ నుండి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకొచ్చినందుకు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన టీజీఐఐసీ చైర్‌పర్సన్ టి. నిర్మలా జగ్గారెడ్డి . ఈకార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, మంత్రులు జూపల్లి, సీతక్క,. ఎంపీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# లక్ష్య సాధనకు శ్రమించాలి

- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి
- గురుకుల పాఠశాల విద్యార్థులకు తమ అనుభవాలను తెలిపిన అధికారులు
- ఇస్నాపూర్ గురుకుల పాఠశాల, కళాశాలలో రాత్రి బస








**సంగారెడ్డి. జనవరి 29 ( సిరి న్యూస్ )** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం కలెక్టర్ క్రాంతి వల్లూరు ,అదనపు కలెక్టర్ మాధురితో కలిసి ఇస్నాపూర్ లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి బస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురు విద్యార్థులకు, తమ విద్యాభ్యాసం , తాము ఏర్పాటు చేసుకున్న లక్ష్యాన్ని ఎలా చేరుకున్నది వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆ లక్ష సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ తాను పెళ్లి అయిన తర్వాత కష్టపడి చదివి ప్రభుత్వ గ్రూప్ 1, ఉద్యోగం సాధించిన తీరును వివరించారు. తాను ఒకవైపు సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తూ ఎలాంటి కోచింగ్ లేకుండానే ఇంటివద్దె పిల్లలను చూసుకుంటూ గ్రూప్ వన్ ఉద్యోగం సాధించిన తీరును వివరించారు. అనంతరం వారిరువురు గురుకుల పాఠశాల లో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ను స్టోర్ రూమ్ను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థుల ఎదుగుదల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటి నుండి అవగాహన కల్పించుకోవాలని అన్నారు. వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమా నిర్వహించాలని ఉపాధ్యాయ బృందానికి కలెక్టర్ సూచించారు . అనంతరం కలెక్టర్ అదనపు కలెక్టర్లు విద్యార్థులతో కలిసి నిద్రించారు .ఈ సందర్భంగా విద్యార్థులతో, అధ్యాపకు బృందం ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు త్వరలో వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కర్మ యోగమే జన్మంతా.. ధర్మ క్షేత్రమే బ్రతుకంత..

- **సత్యం, అహింస మార్గాలే తన ఆయుధాలని చెప్పిన మహాత్ముడు**
- **నేడు గాంధీజీ వర్ధంతి**



భారత దేశాన్ని బ్రిటిష్ సామ్రాజ్య పాలన నుంచి విముక్తి చేసేందుకు ముందుండి పోరాడిన నాయకుల్లో గాంధీజీ ఒకరు. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలు, కులాలు ఒక్కటే అని సాటి చెప్పారు గాంధీ. సత్యం, అహింస అనేవి తన ఆయుధాలను చెప్పి.. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. బ్రిటిష్ పాలకుల్ల చేతుల్లోంచి.. భారతమాతకు విముక్తి కలిగించిన మహోన్నతుడు గాంధీ. . సర్వజన హితం నా మతం.. అంటరానితనాన్ని అంత:కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం జాతిపిత మహాత్మా గాంధీ మాటలివి. నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు. అదే మార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు.

మహాత్మ సినిమాలో సిరివెన్నెల సీతారామశాస్త్రి రాసినట్లు.. కొంత మంది ఇంటి పేరో, ఊరికొక్క వీధి పేరో కాదు గాంధీ. కరెన్సీ నోట్ మీద, నడి రోడ్డు మీద మనం చూస్తున్న బొమ్మ అంతకన్నా కాదు. భరత మాత తల రాతను మార్చిన విధాత గాంధీ.. తరతరాల యమ యాతన తీర్చిన వరదాత గాంధీ.. అన్నట్లుగానే గాంధీజీ జీవితం భారతవనికి ఒక అపురూప చరిత్ర. బానిసలుగా మారిన భారతీయులకు అహింస మార్గాలను చూపి.. స్వదేశం కోసం ఎదురునిలిచేలా చేసిన గాంధీ 77వ వర్థంతి నేడు. భారతదేశంపై చెరగని ముద్రవేసిన మహనీయుడు గాంధీజీ.. 1948 జనవరి 30న ఢిల్లీలోని బిర్లా నివాసం వద్ద ప్రార్థనా మందిరానికి వెళ్తుండగా.. ఆయనను నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు.జాతిపితగా కీర్తించిన గాంధీ ప్రాణాలర్పించిన రోజు కావడంతో మార్టిర్స్ డే అంటే షహీద్ దివస్ జరుపుకుంటుంటాం. గాంధీ చేసిన పోరాటం ప్రపంచమంతటినీ ఆకర్షించింది.. కదిలించింది. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమై నిలిచింది. అందుకే ఆ మహాత్మునికి గుర్తుగా..జ్ఞాపకంగా ఆయన వర్థంతిని షహీద్ దివస్గా జరుపుకుంటూ వస్తున్నాం.

భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన ఎంతోమంది మహానుభావులలో మహాత్మా గాంధీ పేరు ఎప్పుడు మొదట ఉంటుంది.. అసత్యాన్ని విడనాడి సత్యాన్ని చేతపట్టి ధర్మ మార్గంలో నడిచి.. బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన ఈ గొప్ప నేత గురించి మనం తప్పకుండా తెలుసుకోవాల్సిందే. ఒక రకంగా చెప్పాలంటే మహాత్మా గాంధీ లేని నాడు నిజంగా భారతదేశం స్వతంత్రాన్ని కోల్పోయేది.. ఇక ఈయన మన దేశానికి చేసిన సేవలను మనం మరిచిపోలేము. అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ రాజ్యాంగం బ్రతికున్నంత కాలం మహాత్మాగాంధీ పేరు తారాజువ్వలా వెలిగిపోతుందని చెప్పవచ్చు.

గాంధీజీ అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. 1869 అక్టోబర్ 2న గుజరాత్ రాష్ట్రంలో కథియవాడ్ జిల్లా పోరు బందర్ గ్రామంలో కరంచంద్ గాంధీ, పుత్లీ బాయి దంపతులకు ఆయన జన్మించారు. గాంధీజీ తండ్రి పోరు బందర్ సంస్థానంలో ఒక దివాన్గా పచేసేవారు. తల్లి హిందూ సంప్రదాయాలను పాటించే వ్యక్తి. తల్లిదండ్రుల సంరక్షణలోనే గాంధీజీ బాల్యం గడిచింది. తరగతి గదిలో గాంధీ ఇతరుల విద్యార్థుల మాదిరిగా చురుకుగా ఉండేవాడు కాదు. తన జీవితంలో ఎదురైనటువంటి అనుభవాలను గాంధీ తన ఆత్మకథ సత్యంతో నా ప్రయోగం (మై ఎక్స్పరిమెంట్ విత్ ట్రుత్)లో స్వయంగా రాసుకొచ్చారు. మహాత్మా గాంధీ లండన్లోని ఇన్నర్ టెంపుల్ లో న్యాయ శాస్త్రం లో శిక్షణ పొందిన తర్వాత 1891 జూన్ లో తన 22 యేళ్ళ వయసు లో లా విద్యను పూర్తి చేశారు. ఇక పోతే ఎన్నో ఎన్నెన్నో కార్యక్రమాలు చేపట్టి అన్నింటిని విజయవంతం చేసిన మహాత్మా గాంధీ బ్రిటిష్ అధికారులకు వ్యతిరేకంగా పోరాడి ఎన్నో కష్టాలను కూడా ఎదుర్కొన్నాడు.. 1921 లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించి ..పేదరికం నిర్మూలించడం, మహిళల హక్కులను, విస్తరింప చేయడం, మతపరమైన అలాగే జాతిపరమైన స్నేహాన్ని అందించడమే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు.

అంటరాని తనాన్ని అంతం చేయడం అన్నిటికంటే మించిన స్వరాజ్యం లేదు అంటూ స్వయం పరిపాలన సాధించడం కోసం దేశవ్యాప్తంగా ఎన్నో ప్రచారాలకు నాయకత్వం వహించారు. గ్రామీణ పేదలు చేతితో నేసే నూలు వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించాలని దారుణం ఖాదీ ఖద్దర్ ను ప్రమోట్ చేశారు.. ఉప్పు సత్యాగ్రహం చేపట్టి జైలుకు వెళ్లిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. మహాత్మా గాంధీ గురించి చెప్పుకుంటూ పోతే రోజులు కూడా సరిపోదు అని చెప్పవచ్చు. ఇకపోతే చివరిగా 1948 జనవరి 30వ తేదీన స్వతంత్రం వచ్చిన తరువాత మరణించడం బాధాకరం అని చెప్పవచ్చు.

నేడు గాంధీ 77వ వర్థంతి.. ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతవని నివాళులు అర్పిస్తుంది. “అహింసే అత్యున్నత కర్తవ్యం. మనం దాన్ని పూర్తి స్థాయిలో సాధన చేయలేకపోయినా, దాని గొప్పతనాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. మానవతా దృక్పథంతో హింసామార్గం నుంచి సాధ్యమైనంత వరకూ దూరంగా ఉండాలి.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# ఉద్యోగ అవకాశాలపై అవగాహన



- ఏఐ టెక్నాలజీలో ప్రావీణ్యం సంపాదించుకోవాలి
- ప్రపంచవ్యాప్తంగా విస్తారమైన ఉద్యోగ అవకాశాలు కలవు
- ఇండియన్ ఫారెన్ ఫర్ బెటర్ సొసైటీ ఎన్జీవో ఆర్గనైజేషన్ చైర్మన్ బి. శ్రీనివాస్ రెడ్డి

**గజ్వేల్, జనవరి 29(సిరి న్యూస్) :** గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల (అటానమస్) లోని టీఎస్ కెసి కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఇండియన్ ఫారెన్ ఫర్ బెటర్ సొసైటీ ఎన్జీవో ఆర్గనైజేషన్ చైర్మన్ బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో నైపుణ్యాలు కలిగిన విద్యార్థిని విద్యార్థులకు పుష్కలమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. నేటి యువత కొన్ని రకాలైన నైపుణ్యాలను అలవర్చుకుంటే మంచి ఉద్యోగాన్ని పొంది ఉత్తమమైన జీవితాన్ని అనుభవించవచ్చు అని తెలిపారు. నేటి ప్రపంచం ఈ మధ్యకాలంలో ఏ.ఐ టెక్నాలజీ మీద ఆధారపడిందని, ఏ.ఐ టెక్నాలజీలో ప్రావీణ్యం సంపాదించుకుంటే ప్రపంచ వ్యాప్తం గా విస్తారమైన ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల విషయంలో కూడా విద్యార్థులు నైపుణ్యాన్ని సంపాదించుకోవాలని సూచించారు. తెలివితేటలను కేవలం పురాతన, సాంప్రదాయ పద్ధతిలో కాకుండా నైపుణ్య పద్ధతిని అలవర్చుకుంటే ఉద్యోగాలు పొందడం విద్యార్థులకి పెద్ద కష్టమేమీ కాదని తెలిపారు. నైపుణ్యం సంపాదించుకోలేని విద్యార్థులు ఏ చిన్నపాటి ఉద్యోగ, ఉపాధి అవకాశాన్ని కూడా పొందలేకపోతున్నారని వివరించారు. విద్యార్థులు ఎవరైనా సెంట్రల్, స్టేట్, ఆర్.బి.ఐ, ఎస్బిఐ, డి.సి.సి.బి, నాబార్డ్, ఎల్.ఐ.సి, ఆర్.ఆర్.బి, ఆర్మీ ,యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, స్టాఫ్ సెలక్షన్ టీచింగ్, ప్రభుత్వం, ప్రైవేట్ తదితర రంగాలలో ఉద్యోగాలు సంపాదించడానికి అవసరమైన శిక్షణను మా సంస్థ తరపున ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులు తాము ఇచ్చే శిక్షణ ద్వారా మంచి భవిష్యత్తును పొందవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. నిక్కత్ అంజుమ్, వైస్ ప్రిన్సిపల్ ఎస్. గణపతి రావు, టీ.ఎస్ .కే. సి కోఆర్డినేటర్ డా. టి. కవిత, టి ఎస్ కె.సి మెంటర్ జబ్బర్, కెరియర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ విజయ భాస్కర్ రెడ్డి, గణపతి రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. భవాని, ఐ కే సి కోఆర్డినేటర్ వెంకటేష్, కళాశాల సి .పి .డి .సి. మెంబర్ గోపాల్ రెడ్డి, డా. మహేంద ర్ రెడ్డి, లక్ష్మనసయ్య, నరేష్, మార్కండేయ, స్వామి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కౌన్సిలర్ చిట్టిబాబుకు ఘనంగా వీడ్కోలు




**అందోల్, జనవరి 29 సిరి న్యూస్:** అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధి 17వార్డ్ కౌన్సిలర్‌కు ఘనంగా సన్మానించి పదవి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా చిట్టిబాబు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఐదు సంవత్సరంలో కాలంలో జరగని పనులు కాంగ్రెస్ వచ్చినతరువాత తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో వార్డలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చిట్టిబాబు అన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్లకు
# కుటుంబ భరోసా సభ్యత్వం తప్పనిసరి




- అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్

**సదాశివపేట, జనవరి 29(సిరి న్యూస్) :** ప్రతి ఫోటో అండ్ వీడియో గ్రాఫ ర్లకు కుటుంబ భరోసా సభ్యత్వం తప్పనిసరి అని సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సూఫాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం నాడు సదాశివపేట పట్టణంలో అసోసిన్ అధ్యక్షుడు నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ధరల పెరుగుదల కోసం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లలా పరిస్థితి దయనీయంగా ఉందని, అందుకు ఐక్యత లోపమే అన్నారు. అందుకోసం మనమందరం కలిసికట్టుగా ఓకే తాటిపై నడిచినప్పుడు అందరు ఆర్థికంగా ఎదుగుతారు అన్నారు. అందుకోసం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ధరలు పెంచుకోవాలన్నారు. జిల్లా లోని ఫోటోగ్రాఫర్ల సమస్యల కోసం జిల్లాలో పర్యటించడం జరుగుతుందన్నారు. జిల్లా సభ్యత్వ నమోదు , మండలాల నుండి నెలకు కొంత అమౌంట్ గురించి.పై విధమైన నిర్ణయాలను మీ అందరి సమక్షంలో చర్చించి నిర్ణయం తీసుకోవడానికి జిల్లా పర్యటన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఫోటో వీడియో గ్రాఫర్ సంగం ఆధ్వర్యంలో శాలువాతో జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండాపూర్ అధ్యక్ష కార్యద ర్శులు కరణం నాగేశ్వరరావు,అనిల్ గౌడ్, గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, ప్రధానకార్య దర్శి జయచింతన్, జై చరణ్,శ్రీనివాస్, నరేష్, వీరేశం,అశోక్, సంగమేశ్, కృష్ణ, రాజు తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# సంగమేశ్వర దేవస్థానంలో ఎమ్మెల్యే పట్లోళ్ల దంపతులు ప్రత్యేక పూజలు



**నారాయణఖేడ్: జనవరి 29 (సిరి న్యూస్) :** మనుర్ మండల పరిధిలోని బొరాంచ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ సంగమేశ్వర దేవస్థానంలో బుధవారం మాఘ అమావాస్య నదీ పుణ్యస్నానాల కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ, సంజీవరెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి గంగా హారతి, ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలు నిర్వహించారు

# లక్ష్మణ్‌కు స్వాగతం పలికిన బిజెపి నేత నెమలికొండ వేణుమాధవ్



**సదాశివపేట, జనవరి 29 (సిరి న్యూస్):** బిజెపి ఎంపీలు లక్ష్మణ్ , కొండా విశ్వేశ్వర రెడ్డిలు జహీరాబాద్ లో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా సదాశివపేటలో బిజెపి రాజ్యసభ సభ్యుడు కే లక్ష్మణ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి నేత మర్రి శశిధర్ రెడ్డిలకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణుమాధవ్ లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆదిత్య, జిల్లా జనరల్ సెక్రటరీ మాణిక్ రావు, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ సంగమేశ్వర్, రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, శేఖర్, శ్రీకాంత్, క్రిష్ణ, శ్రీశైలం, ఉప సర్పంచ్ శ్రీశైలం, శేఖర్, ప్రశాంత్, శివలింగం, ప్రసాద్ సుభాష్, నగేష్, నాగన్న, కాశినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక ద్వితీయ మహాసభలకు
# ఆటో యూనియన్ నాయకులు



**జోగిపేట, జనవరి 29 సిరి న్యూస్:** ఉచిత బస్సు ప్రయాణం కారణంగా తాము జీవనోపాధిని కోల్పోయామని ఆటో యూనియన్ నాయకులు తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల ద్వితీయ రాష్ట్ర మహాసభల మద్దతు తెలిపేందుకు వెళ్లారు. ఈసందర్భంగా అటో యూనియన్ అధ్యక్షులు మొగులయ్య , బట్ట నరసింహులు మాట్లాడుతూ బీహార్, యూపీ నుంచి వచ్చిన కూలీలు ఇక్కడ తెలంగాణలో కూలీల బతుకుదెరువను కొల్లగొడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో కుమ్మరి గోపాల్ ,వనంపల్లి రాములు, రొయ్యల రాజు, నాదలాపురం పాపయ్య ,జంగం గోవర్ధన్ పాల్గొన్నారు

# ప్రజా సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చా...

సిరి ఇంటర్వ్యూ

- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..
- గ్రామ మొట్టమొదటి సర్పంచ్ మా తాతగారు.. మా తాత, మా పెద్దనాన్న, చిన్నాన్నలే నాకు స్ఫూర్తి..
- సిరి ప్రతినిధితో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గొంగిరెడ్డి మహేష్ రెడ్డి ముఖాముఖీ..

**రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్న నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్న మండలంలో టిఆర్ఎస్ పార్టీకి సర్పంచులు ఉన్న, నా గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో నా సతీమణి ఎంపిటిసి గా గెలిపించడం జరిగింది. కానీ మండల మొత్తం బిఆర్ఎస్ నాయకత్వంతో ఉండటంతో గత నాలుగు సంవత్సరాలు ఏ అభివృద్ధి చేయలేకపోయాను. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు అంగన్వాడి బిల్డింగ్ లకు ఈ ఆర్థిక సంవత్సరం 8 లక్షల రూపాయలు మంజూరు చేయటం జరిగింది. రేషన్ కార్డులు గ్రామంలో ఆరోగ్య సమస్య ఉన్న వాళ్లకు ఎల్వోసీలు సీఎంఆర్ఎఫ్ లో ఇప్పించడం జరిగింది.**

**- వెల్దుర్తి, జనవరి 29 (సిరి న్యూస్)**



**సిరి ప్రతినిధి :** మీ రాజకీయ ప్రస్తావం ఎలా మొదలైంది?

**గొంగిరెడ్డి మహేష్ రెడ్డి:** గ్రామ మొట్టమొదటి సర్పంచ్ గా మా తాతగారు మా పెద్దనాన్న సర్పంచు మరియు మ చిన్నాన్న పిఎసిస్ చైర్మన్ ఉప్పు లింగాపూర్ గ్రామానికి చేయడం వల్ల నిత్యమ్ మా ఇంటికి గ్రామస్తులు వారి సమస్యల పరిష్కారానికి రావడం వలన అది చూసిన నేను అప్పటి నుండి గ్రామానికి మంచి చేయాలని తపనతో 30 సంవత్సరాల కిందటే రాజకీయ ప్రవేశం చేశాను.

**సిరి ప్రతినిధి :** వెల్దుర్తి మండలం లో కాంగ్రెస్ పార్టీలో ఎందరో సీనియర్ నాయకులు ఉన్నా పిసిసి అధిష్టానం మీకే ఎందుకు మండల పార్టీ ఇవ్వడానికి గల కారణం?

**గొంగిరెడ్డి మహేష్ రెడ్డి:** గత 30 సంవత్సరా లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్న,, పార్టీ కార్యకర్తల కు అండ దండంగా ఉంటూ. గతంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఐదు సంవత్సరాలు, మరియు సేవాదళ్ అధ్యక్షులుగా తొమ్మిది సంవత్సరాలు, అంతేకాకుండా బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలు మండల ప్రజలకు వివరిస్తూ పార్టీకి మరియు మండల నాయకత్వానికి నమ్మిన వ్యక్తిగా ఉన్నందున నాకు మండల పార్టీ అధ్యక్షులు ఇవ్వడం జరిగింది.

**సిరి ప్రతినిధి :** గత బిఆర్ఎస్ పాలన కు ప్రస్తుత ప్రజాపాలనకు వ్యత్యాసం ఏమిటంటే మీరు చెప్పే కారణాలు?

**గొంగిరెడ్డి మహేష్ రెడ్డి:** మొట్టమొదటి హామీని విస్మరించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ ఏలాగంటే ఎన్నికల్లో గెలవగానే దళిత ముఖ్యమంత్రి చేస్తా అన్న హామీ, అలాగే భూమిలేని నిరుపేదలకు మూడెకరాల భూమి ఇవ్వలేదు, ఉద్యోగాలు అంతంత మాత్రమే,డబల్ బెడ్ రూములు అనుకున్న స్థాయిలో ఇవ్వలేదు,

కానీ ఇప్పుడు నా ప్రజా పాలన లో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలంలోనే ఆరు గ్యారంటీలో భాగంగా ఉచిత కరెంటు, మహిళలకుఫ్రీ బస్సు, 500 కే గ్యాస్, రెండు లక్షల వరకు రుణమాఫీ, మొదటి సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగాలు, ఒక్క సంవత్సర కాలంలో సుమారు 850 కోట్ల సీఎంఆర్ఎఫ్ లు ఇవ్వడం జరిగింది.

**సిరి ప్రతినిధి :** మీ సతీమణి ఎంపిటిసి గా ఉండి మీ గ్రామానికి మీరు చేసిన అభివృద్ధి పనులు ఏంటి? ఆ పదవి పట్ల మీరు సంతృప్తిగా ఉన్నారా?

**గొంగిరెడ్డి మహేష్ రెడ్డి:** రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్న నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్న మండలంలో టిఆర్ఎస్ పార్టీకి సర్పంచులు ఉన్న , నా గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో నా సతీమణి ఎంపిటిసి గా గెలిపించడం జరిగింది. కానీ మండల మొత్తం బిఆర్ఎస్ నాయకత్వంతో ఉండటంతో గత నాలుగు సంవత్సరాలు ఏ అభివృద్ధి చేయలేకపోయాను. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు అంగన్వాడి బిల్డింగ్ లకు ఈ ఆర్థిక సంవత్సరం 8 లక్షల రూపాయలు మంజూరు చేయటం జరిగింది. రేషన్ కార్డులు గ్రామంలో ఆరోగ్య సమస్య ఉన్న వాళ్లకు ఎల్వోసీలు సీఎంఆర్ఎఫ్ లో ఇప్పించడం జరిగింది.

**సిరి ప్రతినిధి :** గ్రామంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోని పనులు ఏమైనా ఉంటే వాటిని ఎలా పరిష్కరిస్తారు మీరు?

**గొంగిరెడ్డి మహేష్ రెడ్డి:** గత ప్రభుత్వం చేసింది కొంచెం చెప్పేది మాత్రం ఎంతో మండల కేంద్రం నుంచి మెదక్ కు డబల్ రోడ్డు వేయించకపోవడం, అసంపూర్తిగా కమ్యూనిటీ హాల్, గతంలో అక్కన్నపేట్ నుండి డబల్ రోడ్డు కేవలం మెదక్ నియోజకవర్గ పరిధి వరకే రావడం, నర్సాపూర్ నియోజకవర్గమైన మా గ్రామానికి అతి చేరువలో రోడ్డు మధ్యలోనే విడిచి పెట్టడం , ఇవన్నీ గత ప్రభుత్వ పెండింగ్ పనులే. వీటిని తక్షణమే మా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో నేరుగా జిల్లా మంత్రి దృష్టికి తీసుకెళ్లాము. త్వర లోనే వెల్దుర్తి మెదక్ రహదారి పనులకు సంబంధించిన మంజూరు విషయం మరి యు గ్రామంలో పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యల న్నీ కూడా వారి సహకారంతో పరిష్కరిస్తామని అలాగే ఇండ్లులేని నిరుపేదలకు కచ్చితంగా ఇండ్లు మంజూరు చేయిస్తానని ఈ నాలుగు సంవత్సరాలలో గ్రామానికి అవసరమైన అన్ని నిధులు సేకరిస్తానని చెప్పడం జరిగింది



**సిరి ప్రతినిధి :** మీకు ఒకవేళ మండల పార్టీ మరియు జిల్లా పార్టీ అవకాశం ఇస్తే?మీకు ప్రజలు ఓట్లు వేసి ఎందుకు గెలిపించాలి?

**గొంగిరెడ్డి మహేష్ రెడ్డి:** ఒకవేళ మండల పార్టీ మరియు జిల్లా పార్టీలకు నాకు అవకాశం కల్పిస్తే, మా ప్రభుత్వం లేక ముందే బిఆర్ఎస్ ప్రభుత్వంలో పలు అంశాలపై పోరాడి ప్రజలకు మరియు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వాడిని పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీతోనే ఉంటూ ప్రతి కార్యకర్తకు అండగా ఉన్న వాడిని, కానీ ఇప్పుడు మా ప్రభుత్వం అధికారం లోని కు వచ్చింది ప్రభుత్వం ఇచ్చే పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేకూరుస్తూ మండల నాయకత్వం మరియు మండల ప్రజల ఆశీర్వాదంతో గెలిపిస్తారని ధీమా

**సిరి ప్రతినిధి :** వెల్దుర్తి మండలం లో కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన వారితో మండలంలో గ్రూప్ రాజకీయాలు ఉన్నాయని ఒక వినికిడి దానికి మీ సమాధానం?

**గొంగిరెడ్డి మహేష్ రెడ్డి:** అట్లాంటివి వెల్దుర్తి మండలం లో ఏమీ లేవు ఎందుకంటే బి ఆర్ ఎస్ పార్టీ మీద వ్యతిరేకతతోనే కాంగ్రెస్ పార్టీలోకి చేరారు అంతేకాకుండా వచ్చిన వారు కూడా పార్టీ అధికారంలోకి రాకముందే వచ్చినవారు కాబట్టి మాకు ఎటువంటి గ్రూపులు లేవని గంట స్పదంగా చెప్పగలను.

**సిరి ప్రతినిధి :** గత ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తున్న ఉమ్మడి మండల అభ్యర్థి అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వల్ప మెజార్టీతో ఓడిపోవడానికి గల కారణాలేమిటి అంటే మీరు చెప్పే కారణం ఏంటి?

**గొంగిరెడ్డి మహేష్ రెడ్డి:** గతంలో గెలిచిన స్థానిక సంస్థల్లో టబి ఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు బలంగా ఉండటం, మరియు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారి అనుచరులు బలగం కూడా తోడవడం, అంతేకాకుండా మొట్టమొదటిసారి ఎలక్షన్ లో పోటీ చేస్తున్న ఆవుల రాజిరెడ్డి స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం మాకు నైతిక విజయమే.

**సిరి ప్రతినిధి :** ఈసారి మీరు గ్రామంలో పోటీ చేస్తే మీ ఏజెండా ఏమిటి?

**గొంగిరెడ్డి మహేష్ రెడ్డి:** నూతన అంగనవాడి బిల్డింగులు ,మరియు తండాలలో గ్రామంలో సిసి రోడ్లు, అంతేకాకుండా ముఖ్యంగా పక్కనే హల్దీవాగు ఉన్న మా చెరువులను కాలువలు దార నీటిని నింపడానికి మా ఇన్చార్జ్ రాజిరెడ్డి సహకారంతో మంత్రుల దృష్టికి తీసుకెళ్లి అట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తానని ఇంకా కమ్యూనిటీ హాలు పూర్తిస్థాయి డబల్ బెడ్ రూంలో ఇండ్ల నిర్మాణాలు చేపడతానని చెప్పడం జరిగింది.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ఝరాసంగం జనవరి 29 సిరి న్యూస్ :** మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామ ఉపాధి హామీ కూలీలు సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల అమలులోభాగంగాబర్దిపూర్గ్రామాన్నిఎంపిక చేసిన విషయం తెలిసిందే. మండల సీనియర్ కాంగ్రెస్పార్టీనాయకులువేణుగోపాల్రెడ్డి ఆధ్వర్యంలో బర్దిపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలకు ఆత్మీయ భరోసా క్రింద 77 మంది ఎంపిక కాగా వారి ఖాతాలలోరూ.6వేలచొప్పుననగదుప్రభుత్వం జమ చేయడంతోబుధవారంసీఎంరేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగావేణుగోపాల్రెడ్డిమాట్లాడుతూ గ్రామానికి 592 మంది రైతులకు రైతు భరోసా క్రింద రు.67 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని 303 ఇందిరమ్మ ఇళ్లు, దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులుమంజూరయ్యాయన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను అధికారులు సిద్ధం చేశారని పేర్కొన్నారు. బర్దిపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడంపై రాష్ట్ర మంత్రిదామోదర్రాజనర్సింహ,జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్పార్టీయూత్,సీనియర్ నాయకులు,గ్రామస్తులుపాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీతారెడ్డిని విమర్శించే హక్కు ఆవుల రాజిరెడ్డికి లేదు



**▪ నర్సాపూర్ మాజీ < ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి**

**శివంపేట్ జనవరి 29( సిరి న్యూస్):** రాష్ట్రంలో పథకాలు అమలు పరచడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమయ్యారు. గ్రామ సభలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజలు ఎక్కడ పథకాల గురించి నిలదీస్తారో అని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి , కాంగ్రెస్ నాయకులు ముందుగానే కుర్చీలలొల్లి మొదలు పెట్టారు . నీకు నిజంగా పేదప్రజలపైఆత్మఅభిమానంఉన్నముందుగా ప్రతి గ్రామాలలో తిరిగి పేద రైతులకు ప్రజలకు పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకొని కుర్చీలకొట్లాటకుపోతేబాగుంటది.పేదప్రజలు ప్రజల బాధలు అర్థం కావాలంటే మాసాయిపేటవార్డుమెంబర్గా,స్థానికసంస్థల్లో ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయాలని వెంకటరెడ్డిడిమాండ్చేశారు.ఇప్పటికైనామీరు ఎన్ని గగ్గోలు పెట్టినా ఎన్ని ఆటంకాలు కలిగించిన నర్సాపూర్ కు సునీత లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే అనేది మర్చిపోకండి. మీ రేవంత్ రెడ్డి హామీలు అన్ని గ్రామాలు అమలు అయ్యేలా చూస్తే కనీసం ప్రజలు క్షమిస్తారు. దయచేసి సునీతలక్ష్మారెడ్డి,బిఆర్ఎస్కార్యకర్తలమీదదాడి చేయాలనుకుంటే ప్రతిదాడి తప్పదని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి విజ్ఞప్తిచేశారు

# భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు





**శివంపేట్ జనవరి 29 (సిరి న్యూస్ ):** దేశంలోనే అత్యంత మహిమాన్విత శక్తిపీఠాల లోనే ఒకటైన శివంపేట శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో బుధవారం మౌని అమావాస్య పర్వదినంసందర్భంగాఅమ్మవారిఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగాల ముఖి అమ్మవారికి మహాపూజలు నిర్వహించారు. అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతోవిశేషంగాఅలంకరించి,అమ్మవారికి విశేషమైన పసుపుతోహరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతోనైవేద్యంసమర్పించడంజరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. మాఘ అమావాస్య పర్వదినం కావడంతో ఉమ్మడి తెలుగురాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుండి వచ్చిన అమ్మ వారి భక్తులతో శక్తిపీఠం కిటకిటలాడింది.ఈసందర్భంగా స్వర్గీయ పబ్బ అంజయ్య -రామమ్మ జ్ఞాపకార్థం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త-స్వరూప, పబ్బ మహేష్ గుప్త-స్వాతి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలోమాజీ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (ఫారెస్ట్ డెవలప ్ మెంట్ కార్పొరేషన్) చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి దంపతులు, తెలుగు చలనచిత్ర నిర్మాత , వారాహి చలనచిత్ర బ్యానర్ కొర్రపాటి సాయి , శివంపేటగ్రామపంచాయతీమాజీపాలకవర్గం సభ్యులు, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, బగాలముఖి శక్తిపీఠం భక్తులు తదితరులుపాల్గొన్నారు.

### ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి

# మౌని అమావాస్య జాతర

### అమ్మవారికి దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు





**చేగుంట జనవరి 29 సిరి న్యూస్:** పవిత్ర పుణ్య క్షేత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మౌని అమావాస్య జాతరకు హైదరాబాద్తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి సుమారు లక్షల మంది భక్తులు తరలి వ చ్చారు. ఈ స ంద ర ్భంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యాల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అమ్మవారిని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,శ్రీ రేణుక మత భవాని మాత అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి సత్కరించారు.

# పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎస్వి శ్రీకాంత్



**సిద్ధిపేట, జనవరి 29 సిరి న్యూస్:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యు) తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సిద్దిపేట జిల్లాకు చెందిన ఎస్వీ.శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.2023 నిజామాబాద్ లో జరిగిన సంస్థ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీకాంత్ కు మంగళవారం ఖమ్మం సభలో రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,అధ్యక్షుడిగా పనిచేసిన వారిలో శ్రీకాంత్ మొదటివాడు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రెండోసారి ప్రధానమైన బాధ్యతలు అప్పగించిన పిడిఎస్యు రాష్ట్ర కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.పిడిఎస్యు నిర్మాత జార్జిరెడ్డి స్ఫూర్తితో భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పక్షాన బలమైన గొంతు వినిపిస్తామని ఆయన తెలిపారు.

# నీలం మధు ముదిరాజ్ని కలిసిన ఎస్జీటీయూ నాయకులు



**వెల్దుర్తి, జనవరి 29 సిరి న్యూస్ :** కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ను బుధవారం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం (ఎస్జీటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంటేశం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, మెదక్ జిల్లా అధ్యక్షులు జింక అశోక్ కలిశారు. వారికి సంఘం డైరీని, కేలండర్ను అందజేశారు.ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను, ఉపాధ్యాయ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. సమస్యలపై సీఎం కలిసి వివరిస్తానని తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో మీడియా కీలకం

- జర్నలిస్ట్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, జనవరి 29 సిరి న్యూస్:** ప్రజాస్వామ్యంలో మీడియా రంగం అత్యంత ప్రాధాన్యత కలిగినదని, ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం మీడియా అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ 2025 డైరీని కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు, పాలకులకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమా చారం అందించడం గొప్ప విషయమని తెలిపారు. టెక్నాలజీకి అనుగుణంగా మీడియా రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకొని రిపోర్టర్లు పనిచేస్తున్నారని మెచ్చుకున్నారు. సమాజం కోసం నిరంతరం పనిచేస్తున్న విలేకరులు ఆదర్శప్రాయులని కొనియాడారు. ఈ సందర్భంగా అందరినీ పలకరించి, మీడియా రంగంలో వస్తున్న మార్పులు, సమస్యల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్ట్ డైరీలో జిల్లాకు సంబంధించిన జిల్లా జర్నలిస్టు ప్రతినిధుల, ఫోటో జర్నలిస్టు వీడియో జర్నలిస్టుల, జిల్లా అధికారులు, పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ల మంచి సమాచారంతో రూపొందించిన అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సాయినాథ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సలహాదారుడు సునీల్, గౌరవ అధ్యక్షులు శంకర్రావు, ఉపాధ్యక్షులు ఎర్ర.వీరేందర్ గౌడ్, రాజ్ కిషోర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి నాగభూషణం, అసోసియేషన్ సభ్యులు, పుండరీకం, లక్ష్మణ్, నర్సింలు, సంగమేశ్వర్, రాజేష్, బక్కప్ప, ప్రవీణ్, అంజిరెడ్డి, సకినాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పేరున ప్రత్యేక పూజలు

### మూడవరోజుకు చేరిన పాదయాత్ర



**ఝరాసంగం జనవరి 29 సిరి న్యూస్:** కేతకి సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో సోమవారం రోజున ఎర్రవల్లి పాదయాత్ర కి బయలు దేరిన కెసిఆర్ అభిమానుల యాత్ర నర్సాపూర్ మీదుగా చాకరి మెట్ల ఆంజనేయ స్వామి ఆలయంలో దర్శనం అనంతరం,మూడవ రోజు సికింద్లపూర్ లక్ష్మి నర్సింహా దేవస్థానం చేరుకొని కేసిఆర్ ఆరోగ్యం బాగుండాలని అలాగే మళ్ళీ కేసిఆర్ ఏ ముఖ్య మంత్రి కావాలని ప్రతేక పూజ చేయించి అభిమానాన్ని చాటుకున్నారు, శుక్రవారానికి ఈ పాదయాత్ర ఎర్రవల్లి కెసిఆర్ స్వగృహానికి చేరుతుంది మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి స్థానిక ఎన్నికలలో వ్యూహాత్మకమైన కార్యాచరణ, పార్టీ అభివృద్ధి, ప్రజాధరణ పలు అంశాలపై చర్చించి స్థానికల ఎన్నికల్లో విజయం దిశగా ముందుకు సాగుతామని మేదపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ అన్నారు.

## యువకులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత



**శివంపేట్ జనవరి 29 సిరి న్యూస్ :** శివంపేట్ మండల్ దంతాన్ పల్లి గ్రామానికి చెందిన యువకులు శివంపేట్ మండలం పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి యువకులకు వాలీబాల్ ఆడడానికి సరైన స్పోర్ట్స్ మెటీరియల్ లేదని చెప్పడంతో అడిగిన వెంటనే తన సొంత డబ్బులతో 15000 రూపాయలు గ్రామ యువకులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, గొల్ల మధు యాదవ్, గజేంద్రుల నర్సింలు, నాగేందర్ యాదవ్, దుర్గం ఆంజనేయులు, గడ్డం నరేష్, గడ్డం రాజు, యాదగిరి గౌడ్, గొల్ల దుర్గయ్య, గొల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు

## గుమ్మడిదల మున్సిపాలిటీ కమిషనర్ గా రఘు



**గుమ్మడిదల, జనవరి 29 సిరి న్యూస్:** నూతనంగా ఏర్పాటు జరిగినా గుమ్మడిదల మున్సిపాలిటీకి కమిషనర్ గా రఘు నియమితులయ్యారు. ఆయన బుధవారం బాధ్యతలను స్వీకరించినారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోకి బొంతపల్లి,వీరన్న గూడెం, దోమడుగు, అన్నారం గ్రామ పంచాయతీలు వస్తాయి. అందరి సహకారంతో అభివృద్ధి చేపడుతానని తెలిపారు.

## శివాలయ భూమిని కాపాడాలి



**జిన్నారం, జనవరి 29 సిరి న్యూస్:** జిన్నారం గ్రామంలో శివాలయం గుడి నిర్మాణ ఆవరణలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విచారణ జరిపించి దేవాలయ ప్రతిష్టాపన గుడి నిర్మాణానికి ఆటంకం రాకుండా న్యాయం చేయాలని గ్రామ ప్రజలు తెలిపారు.

## బాలికలకు అవగాహన కార్యక్రమం



**సదాశివపేట, జనవరి 29 ( సిరి న్యూస్ ):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (యుఎఫ్ డబ్ల్యూ ఎస్) , జడ్పిహెచ్ఎస్ స్కూల్ సదాశివపేట లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిపిఎన్డిటి యాక్ట్ (లింగ నిర్ధారణ) ,ఆడపిల్ల ప్రాముఖ్యత,ఆరోగ్యం, రక్త హీనత నివారణ చర్యలు వంటి అంశాలను వివరించారు.జడ్పీహెచ్ఎస్ ,స్కూల్ లో రుతుక్రమ పరిశుభ్రత, కిషోర్ బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు,విద్య ప్రాముఖ్యత వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో చంద్రకళ,మెడికల్ ఆఫీసర్ ప్రీతి,జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి,ఐసీడీఎస్ సూపర్వైజర్ మణెమ్మ, జీవస్ విశాల, హాస్పిటల్ సిబ్బంది మరియు అంగన్వాడి టీచర్లు, ఆశలు, స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు



**వెల్దుర్తి, జనవరి 29 సిరి న్యూస్:** వెల్దుర్తి లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు బుధవారం తపాలా సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలో 50 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ సౌత్ ఇన్స్పెక్టర్ సందీప్ కులకర్ణి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 18 సంవత్సరాలలోపు విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించడం జరుగు తుందని, జాతీయ స్థాయిలో మొదటి నలుగురికి రూ.50 వేలు, రెండవ స్థానం వారికి రూ .25 వేల, మూడవ స్థానం వారికి రూ. 10 వేలు, హైదరాబాద్ పోస్టల్ సర్కిల్ లో మొదటి స్థానంలో వారికి రూ. 25 వేలు, రెండవ స్థానం వారికి రూ. 10 వేలు, మూడవ స్థానం వారికి రూ. 5 వేలు నగదు ను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమం లో పోస్ట్ మాస్టర్ మజర్, మేల్ ఓవర్సీల్ క్రిష్ణ, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజకీయ నైతిక విలువలు తెలుసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి



**శివంపేట్ జనవరి 29 (సిరి న్యూస్) :** ఎమ్మెల్యే సునీతా రెడ్డి కుర్చీకోసం ఆరాటపడే మీరు చిల్లరగాండ్లతోని పెద్ద నాయకుడిని తిట్టిచ్చినంత మాత్రాన ఒరిగేదేమీ ఉండదనీ, ఆకాశం మీదకు ఉమ్మివేస్తే, అది మీ మీదే వచ్చిడుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిన, గెలిచిన నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న వ్యక్తి ఆవుల రాజిరెడ్డి, అటువంటి నాయకుడిపై ఎమ్మెల్యే సునీతా రెడ్డి, ఆమె చెంచాలు వ్యక్తిగత విమర్శలకు దిగడం ఎంత వరకు సమంజసమని కర్ణాకర్ రెడ్డి ప్రశ్నించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి దర్జాగా పదవులు అనుభవిస్తూ, ప్రజలకు ఏమి సేవ చేశారని ఆయన అన్నారు. ప్రజలకు రుణమాఫీ గాని, ఒక రేషన్ కార్డు గాని, ఇండ్లు గాని మీరు ఇప్పించారా, ప్రభుత్వం మీద పోరడలేని చేతగాని దద్దమ్మలవలె వేదికల మీద కుర్చీ కోసం చిల్లర పంచాయతీలు పెట్టుకుని తన్నుకు చచ్చారు తప్ప, ఏ ఒక్క రోజు ప్రజల కోసం ఆరాటపడి పనిచేసిన దాఖలాలు లేవన్నారు. న్యాయవాద వృత్తి నుంచి వచ్చిన ఆవుల రాజిరెడ్డికి ప్రభుత్వ నియమ నిబంధనలు, ప్రోటోకాల్ గురించి మీతో చెప్పించుకోవలసిన దుర్గతి ఆయనకు పట్టలేదన్నారు. ఇప్పటికైనా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, ఆ పార్టీకి సంబంధించిన నాయకులు, రాజిరెడ్డి పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. మీ స్థాయిని దిగదార్చుకోవద్దని కర్ణాకర్ రెడ్డి సూచించారు. మీ పార్టీ నాయకులను నోరు అదుపులో పెట్టుకోమని చెప్పండి, కింది స్థాయి వ్యక్తులతో తిట్టించినంత మాత్రాన రాజిరెడ్డికీ ఏమీ కాదన్నారు.

సిరి ఇంటర్వ్యూ







# ప్రజా సేవనే నా లక్ష్యం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే జడ్పీటీసీ గా బరిలోకి దిగి విజయం సాధిస్తానని, స్థానిక నాయకుల అండదండాలు నాకు బాగానే ఉన్నాయని, గెలిచిన వెంటనే ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిస్కారం కోసం ముందుగా పాటు పడతానని తుమ్మన్ పల్లి మాజీ ఎంపీటీసీ మహేందర్ తెలిపారు.

- ఝరాసంగం, జనవరి 29 (సిరి న్యూస్)

- ప్రజల అభివృద్ధి కొరకు నేను పాటు పడతా.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు 200 హెల్మెట్ లను పంపిణీ చేశా.
- కరోనా కష్ట కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ
- సిరి ప్రతినిధితో తుమ్మన్ పల్లి మాజీ ఎంపీటీసీ మహేందర్ ముఖాముఖీ..

**సిరి ప్రతినిధి : మీ రాజకీయ జీవితం ఎలా మొదలైంది**

**బి.మహేందర్ :** నాడు ప్రజలే మాకు కాంగ్రెస్ టికెట్ ఇప్పించి.. నన్ను గెలిపించారు, ప్రస్తుతం నేను పీసీసీ సెక్రటరీ (ORG) పనిచేస్తున్నాను, మా అమ్మ మొట్ట మొదటిగా 2013 లో కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ గా పోటీ చేసి కొన్ని ఓట్ల తో ఓడిపోయారు, ఆ తరువాత నేను 23 సంవత్సరాల వయసులోనే ప్రజల నన్ను ఎంపీటీసీ గా పోటీ చేయాలనీ కోరితే అమ్మ నాన్నల ప్రోత్సాహంతో మా గ్రామం తుమ్మన్ పల్లి నుంచి ఎంపీటీసీ గా పోటీ చేసి ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి పై ప్రజలే నన్ను నిలబెట్టి గెలిపించారు.

**సిరి ప్రతినిధి: మీరు రాజకీయాల్లోకి ఎందుకు రావాలనుకున్నారు?**

**బి.మహేందర్ :** గతంలో నేను చేసిన సేవా కార్యక్రమలే నన్ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చాయి, ప్రజా అభిప్రాయం మేరకు రాజకీయలోకి వస్తే ఇంకా ఎక్కువ సేవ చేసే అవకాశం ఉంటుంది అని, సొంత డబ్బుతో కొందరికే మన సేవా పరిమితం కాకుండా ప్రతి పేదవారికి అందించాలంటే రాజకీయాలే కీలకం అని భావించి స్థానిక నాయకుల ప్రోత్సాహంతో రాజకీయాల్లో అడుగు పెట్టాను.

**సిరి ప్రతినిధి:మీరు రాజకీయాల్లోకి రావడానికి మీకు ఎవరు ఆదర్శం?**

**బి.మహేందర్ :** వైఎస్ రాజశేఖర్ రెడ్డి,నాకు రాహుల్ గాంధీ అంటే చాలా ఇష్టం ఆయనే నాకు ఆదర్శం, రాష్ట్రం నాయకులలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అంటే చాలా ఇష్టం ఆయన కార్యకర్త నుంచి అంచలంచలుగా రాష్ట్రస్థాయి నాయకుని వరకు ఎదిగారు కనుక ఆయనంటే ఇష్టం,

**సిరి ప్రతినిధి : కేవలం రాజకీయాల్లోకి రావడానికే వారి పేర్లు వాడుతున్నారా?**

**బి.మహేందర్ :** రాష్ట్ర స్థాయిలో నేను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కు అత్యంత సన్నిహితుణ్ణి,కాంగ్రెస్ పార్టీలో మంత్రులతో మంచి సంబంధాలు వున్నాయి, నేను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వాహనదారులు దాదాపు 200 హెల్మెట్ లను పంచి పెట్టాను అంతగా అభిమానం ఉంది, మేము తరతరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే మా తాత లు, నాన్న ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కి వీరాభిమాని, ఎన్నో పార్టీలు మాకు చాలా అవకాశాలు ఇచ్చిన కానీ ఇంత వరకు పార్టీ వీడింది లేదు, గెలిచినా ఓడినా కాంగ్రెస్ పార్టీ తోనే మా ప్రయాణం,

**సిరి ప్రతినిధి : మీరు ప్రజా సమస్యలపై స్పందించారా ఎప్పుడైనా?**

**బి.మహేందర్ :** హైదరాబాద్ వేదికగా అనేక సమస్యలపై ధర్నాలు రాస్తారోకాలు చేస్తాం చలో రాజ్ భవన్ కార్యక్రమం లో నన్ను అరెస్ట్ చేసారు, రేవంత్ రెడ్డి ని అరెస్ట్ చేసిన సమయంలో ధర్నా చేసి లాఠి దెబ్బల కారణం 3 రోజులు హాస్పిటల్ లో ఉన్నాను.

**సిరి ప్రతినిధి : ప్రజలు మిమ్మల్నే ఎందుకు ఎన్నుకోవాలి.**

**బి.మహేందర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏ అధికారంలో ఉంది కావున నేను పార్టీలో రాష్ట్ర స్థాయిలో మంత్రులు, పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కార్ అత్యంత సన్నిహితుడిగా.. హన్మంతు రావు పటేల్ అనచరుడిగా.. ముఖ్యమంత్రి అత్యంత సన్నిహితుడు హైదరాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ రోహిన్ రెడ్డి మిత్రుడిగా పెద్ద నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయి కనుక నేను ప్రజా అభివృద్ధి కొరకు వారి నుంచి నిధులు తీసుకు రాగలుగుతా, అదనంగా ఎలాంటి పథకాలనైనా మా ప్రాంత అభివృద్ధి కొరకు అడగడానికి నాకు అవకాశం ఉంది.

**సిరి ప్రతినిధి : రాజకీయాలు అంటే వ్యక్తి గత అభివృద్ధి గా భావిస్తారా లేక ప్రజా సేవా అనుకుంటున్నారా.**

**బి.మహేందర్ :** రాజకీయాలు అంటే ప్రజా సేవా కరోనా కష్ట కాలంలో నా సొంత డబ్బుతో దాదాపు 10 లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని ఎంతో మంది పేద ప్రజలకు నేను నిత్యావసర సరుకులను పంపిణీ చేశాను, ఆ సమయంలో అప్పటి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి ఆ కార్యక్రమాన్ని ప్రారంభంచి నన్ను అభినందించడం జరిగింది.

**సిరి ప్రతినిధి : రాజకీయం అంటే ప్రజాసేవ అంటున్నారు, మరి ప్రజా సేవ చేసే వారికి రాజకీయాలు ఎందుకు..**

**బి.మహేందర్ :** ప్రస్తుతం అధికారంలో లేకుండానే ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది, అలాంటిది అధికారంలో ఉంటే ఇంకా ఎంతో ప్రజా సేవా చేసే అవకాశం ఉంటుంది, కొంతమంది కే పరిమితం కాకుండా ఎంతో మంది పేద ప్రజలకు సేవా చేయొచ్చు అనే ఉద్దేశంతో రాజకీయాలకు రావడం జరుగుతుంది.

**సిరి ప్రతినిధి : మీరు హైదరాబాద్ లో ఉంటారు గ్రామ ప్రజల సమస్యలు మీరేలా పరిష్కరిస్తారు..**

**బి.మహేందర్ :** హైదరాబాద్ లో మాకు వ్యాపారాలు ఉన్నాయి అలాగే పి సి సి లో సెక్రటరీ గా ఉన్నాను కాబట్టి హైదరాబాద్ లో ఉన్నాను గతంలో నేను ఎంపీటీసీ గా ఉన్న సమయం లో గ్రామంలో ఉండే వాడిని... వారం లో 3 రోజులు మా గ్రామం లోని ఉంటాను మాకు మా గ్రామం లో కూడా వ్యాపారం వ్యవసాయం ఉంది అయిన ముఖ్య నాయకులు అందరు హైదరాబాద్ లోనే ఉంటారు కాబట్టి హైదరాబాద్ లో ఉంటాను అనే మాట అప్రస్తుతం... మా నాన్న గారు తాజా మాజీ కాంగ్రెస్ సర్పంచ్ గా చేశారు, ప్రస్తుతం నూతన గ్రామ పంచాయతీ ఏర్పడింది కావున అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాల్సి ఉంటుంది.అది అప్పుడు బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉంది గ్రామ అభివృద్ధి కొరకు అధికారులను ప్రశ్నించి నిధులు తీసుకు రావడం జరిగింది, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తుంది,



**సిరి ప్రతినిధి : జడ్పీటీసీ గా గెలిచిన తరువాత మీరు అభివృద్ధి చేస్తారా లేదా నామమాత్రంగా చేసి వదిలేస్తారా.**

**బి.మహేందర్ :** నేను గతంలో ఎంపీటీసీగా ఉన్న సమయంలో తక్కువ నిధులతోనే అలాగే మా స్వంత నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం వలనే ప్రజలు మాకు మరోసారి సర్పంచ్ గా గెలిపించి అధికారం కట్టబెట్టారు కావున జడ్పిటిసి గా పోటీ చేసి గెలిస్తే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ స్థానికంగా ఉపాధి లేని ప్రజలకు నిరుద్యోగులకు కచ్చితంగా ఉపాధి కల్పించే దిశగా ముందుకు వెళ్తాను.

**సిరి ప్రతినిధి : భవిష్యత్తులో మీరు పార్టీ మారే ఆలోచన ఏమైనా ఉందా.**

**బి.మహేందర్ :** గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మా నాన్న పై ఉదేశ పూర్వకంగా కేసులు పెట్టి.. మమల్ని వేధించారు వాళ్ళ పార్టీ లో వస్తే కేసులు లేకుండా చేస్తాం అని కూడా చెప్పారు కానీ మేము ఆ కేసులపై పోరాటం చేశము తప్ప పార్టీ మారలేదు...ప్రస్తుతం నాకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకత్వంలో చోటు ఇచ్చింది పీసీసీ సెక్రటరీ (%ూ=+%) బాధ్యత లు అప్పగించింది, ఇంతకంటే మంచి గుర్తింపు ఇంకేముంటుంది, ప్రస్తుతం నేను వ్యాపారంగా పరంగా రాజకీయంగా, బలంగా ఉన్న ఇంకా పార్టీ మారే ఆలోచన అసలే ఉండదు, మా తరతరాలు కాంగ్రెస్ పార్టీలోనే మా భవిష్యత్తు తరాలు కాంగ్రెస్ పార్టీతోనే ఉంటాం.

**సిరి ప్రతినిధి : ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలపై మీ అభిప్రాయం ఏంటి.**

**బి.మహేందర్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, గత 10 ఏళ్లుగా అధికారంలో ఉండి బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వ ఖజానాలను ఖాళీ చేయడం వలన ప్రస్తుతం నిధుల కొరత వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం మొదటగా ఇబ్బంది పడిన ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తుందని ప్రజలకు న్యాయం చేస్తుంది, ఈ అభివృద్ధిని చూసి ప్రజల్లో గుర్తింపును చూసి బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పైన అనేక తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు తప్ప, ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పైన ఎలాంటి వ్యతిరేకత లేదు.

## అధికారం లేకున్నా అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట్, జనవరి 29 ( సిరి న్యూస్ ):** అధికారం ఉన్న లేకున్నా సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.ఎమ్మెల్యే సహకారంతో సదాశివపేట పట్టణంలో టియుఎఫ్ఐడిసి పథకం ద్వారా మంజురైనా సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ లకు సంబంధించిన 14 పనులకు గాను రూ. 4 కోట్ల 40 లక్షలకు టెండర్ ప్రక్రియ మొదలైందన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే సదాశివపేట పట్టణ అభివృద్ధికి పనులు ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

## మైత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**గుమ్మడిదల, జనవరి 29 సిరి న్యూస్:**మైత్రి ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని మాజీ ఐఏఎస్ అధికారి డా. జయప్రకాష్ నారాయణ ప్రశంసించారు. బుధవారం ట్రస్ట్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్ ఆయనను కలిసి ఫౌండేషన్ ద్వారా అందించిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యా, ఆరోగ్య రంగాలు అత్యంత కీలకం అని, మైత్రి ఫౌండేషన్ వీటిపై తీసుకుంటున్న చొరవ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అభినందించారు. ట్రస్ట్ సభ్యులు నవీన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు 'గీత' విద్యార్థులు



మెదక్ రూరల్ జనవరి 29 సిరి న్యూస్కబడ్డీ అసోసియేషన్ మెదక్ వారి ఆధ్వర్యంలో పాపన్నపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ (అండర్ 16) పోటీలలో మాంబోజిపల్లి గీత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అద్భుతంగా ఆడి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి రామాంజనేయులు మరియు సెక్రటరీ రామాంజనేయులు అభినందించారు.ఎంపికయిన విద్యార్థుల వివరాలు: బాలుర విభాగంలో;1. శివ కుమార్ , 2. నిఖిల్ ,3. దిలీప్ సింగ్. బాలికల విభాగంలో ; 1. సహస్ర 2. రుచిత. వీరు వికారాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మెదక్ జిల్లా తరపున పాల్గొనడం జరుగుతుంది.

## అమావాస్య అన్నదానం



**సంగారెడ్డి, జనవరి 29 ( సిరి న్యూస్ ):** మౌని అమావాస్య సందర్భంగా.. బుధవారం సంగారెడ్డి లోని మోర్ సూపర్ మార్కెట్ వద్దగల లేబర్ అడ్డా వద్ద అమావాస్య అన్నదానం-అల్పాహారం కార్యక్రమంలో భాగంగా రోజువారి కూలీలకు 300 మందికి జొన్న రొట్టెలు, పప్పు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కొంపల్లి విద్యాసాగర్, పుల్లూరి ప్రకాష్, ఇరుకుళ్ళ ప్రదీప్ కుమార్, నామా భాస్కర్, నామా శ్రీనివాస్, బుస్స నాగరాజు, పోల మధు, కొత్త రవీందర్, చంద్రశేఖర్, చెన్న ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ప్రధాన గడప ప్రతిష్టాపనకు ఆహ్వానం



- వంటేరు ప్రతాపరెడ్డి, నీలం మధు ముదిరాజ్, చిటుకుల మహిపాల్ రెడ్డిలకు ఆహ్వాన పత్రికల అందజేత

**మనోహరాబాద్. జనవరి 29. సిరి న్యూస్:** మనోహరాబాద్ మండలం కాళ్ళ కల్ గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి దేవస్థానాన్ని నూతనంగా నిర్మిస్తున్నందున ఫిబ్రవరి 3న ప్రధాన గడప ప్రతిష్టాపన ఉత్సవా నికి ప్రముఖులకు ఆహ్వానాలు అందజేశారు. బుధవారం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షు లు కరాటే మల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు వీరబోయిన నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి నాయకులు నీలం మధు ముదిరాజ్, చిటుకుల మహిపాల్ రెడ్డి, నాగులపల్లి వెంక టరెడ్డి, శివంపేట తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, అంబర్పేట్ శంకర్ ముదిరాజ్ లతోపాటు పలువురికి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గంట సత్యనారాయణ ముదిరాజ్, వీరబోయిన గోపాల్ ముదిరాజ్, ఊట్ల సత్యనారాయణ ముదిరాజ్, వీరబోయిన సత్యనారాయణ ముదిరాజ్, ఇస్తారు



బిక్షపతి ముదిరాజ్, కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, దుర్గ య్య, ఊట్ల శ్రీశైలం ముదిరాజ్, కొత్తూరు మహేష్ ముదిరాజ్, నత్తి బాలరాజు ముది రాజ్, ఊట్ల నాగరాజు ముదిరాజ్, దాచారం నాగరాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు అధిక ఎంపీపీ, జడ్పీ పదవులు కేటాయించాలి



**కొల్చారం, జనవరి 29 సిరి న్యూస్:** రానున్న స్థానిక ఎన్నికల్లో జడ్పిటిసి ,ఎంపిపి పదవులు ఎస్సీల కేటాయించాలని,లేనియెడల ఉద్యమం చేస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. బుధవారం కొల్చారం లోని బాబా గార్డెన్ లో మాల, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళన సభ మాజీ ఎంపీటీసీ సభ్యులు తుడుము రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పుర్ర ప్రభాకర్, మాజీ సర్పంచ్ గోదావరి,గోషకే యోహాన్ మాట్లాడుతూ, 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో కొల్చారం మండలంలో ఎస్సీలకు ఇంతవరకు ఎంపీపీ జడ్పిటిసి పదవులు పొందలేకపోయారని అన్నారు. అది రాజకీయ నాయకుల లోపమా అధికారులలోపమా అని ప్రశ్నించారు . బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే విధంగా రాజకీయ నాయకులు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొల్చారం మండలంలో ఎంపీపీ జడ్పిటిసి పదవులకు ఎస్సీలు అర్హులు కారా అని ప్రశ్నించారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**గుమ్మడిదల, జనవరి 29 సిరి న్యూస్ :** గుమ్మడిదల పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీల కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బొంతపల్లి పారిశ్రామిక వాడలోని హెటిరో పరిశ్రమ సీనియర్ మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి గారు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య మాట్లాడుతూ దానాలలో కెల్లా విద్యాదానం గొప్పది,ప్రార్థించే పెదవులకన్నా,సహాయం చేసే చేతులు మిన్న అంటూ హెటిరో సంస్థ వారు మండలంలోని ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా బట్టలు, బ్యాగులు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటి అనేక రకాల విద్యా,ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సంస్థ సహాయ సహకారాలు మా పాఠశాలపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్లా, వినోద్, సునీత, అపర్ణ, శారద, బుజ్జి బాయ్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు!

**శివంపేట్ జనవరి 29( సిరి న్యూస్ ):** శివంపేటలో పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న అభివృద్ధిని చూసి భయపడి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక 10 సంవత్సరాలలో వారు చేయ లేని పనులను కేవలం 14 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఇలా అయితే తెలం గాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కనుమరు గైపోతుందని భయపడి వారి పార్టీ ఎమ్మెల్యే సునీత రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మా నాయకుల పైన వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ సమా వేశంలో



శివంపేట మండల పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ రవి నాయక్ శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ బిజిలి పురం సత్తయ్య కమలయ్య గారి వెంకటేష్ డి కృష్ణ బలవంత రెడ్డి నాగభూ షణం ప్రభు లింగం గౌడ్ మెతుకు మల్లేష్ ఈసారపు రాజు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ సరిగారి నారాయణ లస్కర్ ఆంజనేయు లు నారాయణ గారి యాదగిరి మహమ్మద్ షబ్బీర్ బొట్టు కృష్ణ మణికంత గౌడ్ సల్మాన్ నిశాంత్ పాల్గొన్నారు.